# ఈ కథకి అంతంలేదా?

రచన :
శ్రీ. టి. ఎస్. ఆనంద్

[ప్రతిరోజూ ఎక్కడో ఓదగ్గర వరకట్న దురాచారాలలో అభాగినులు నలిగిపోతునే ఉన్నారు. కట్న - కానుకలు తేలేదని మీమాంసతో ఆ ఆడపిల్లల్ని చిత్రవధకు గురి చేస్తున్నారు. ఆ వధ అనుభవిస్తూ సగంలో జీవితాలను ముగింపు చేసుకుంటున్నారు. యువతరం ఈవిషయం ఆలోచించాలి. మానవత్వంతో ఒక్కసారి- మరీ ఒక్కసారి ఆలోచిలచండి, ఆడపిల్లనుకన్న తలితండ్రులస్థితిని - ఆడపిల్ల పరిస్థితిని. మానవత్వంతో మనిషిగా ఆలోచించండి.
—రచయిత.]

బాబూ; అల్లుడవయిన, కొడుకువయిన నీవే. తల్లి లేని పిల్లను అల్లారుముద్దుగా పెంచాను. ఈ వృద్ధాప్యం జీవితంలో. నేను కోరుకొనేది దీనిసంసారం సంతోషంగా ఉండడమే. ఈబొందిలో ఊపిరున్నంతకాలం, దీని కళ్ళ వెంబడి కన్నీరు రాకుండాఉంటే అంతేచాలు. క్షేమంగా వెళ్ళిరండి' అంటూ వీడ్కోలు యిచ్చాడు అల్లుడికి-కూతురికి పరంధామయ్య.

పరంధామయ్య రిటైర్డు హెడ్మాస్టారు. తన జీవితంలో ఎంతోమంది మనస్తత్వాల్ని తెలుసుకోగలిగాడు. తన విద్యాదానంతో ఎంతోమందిని న్యాయమూర్తులుగా, వైద్యులుగా- మరెన్నో చక్కని జీవితవిధానాలు గడిపేయోగ్యులుగా తయారుచేశాడు.

పరంధామయ్యకు ఒక్కతే కూతురు గాయత్రి. గాయత్రికి యుక్తవయస్సు రాగానే, పరంధామయ్య భార్య కనుమూసింది. తనకన్న కూతురిలో అనురాగాన్ని ఆనందాన్ని చూస్తూ కాలం కడుపుకొచ్చాడు. తను ఉద్యోగదశలో ఉన్నపుడు, కూతురిక్షేమంకోసం పాతికవేలు వెనకేశాడు. ఓ యిల్లు సంపాదించాడు. ఆ ఊరిలో తన మంచితనంతో, కాలంగడుపుతూ ఊరకనే ఉండక ట్యూషన్స్ చెపుతున్నాడు.

గాయత్రికి వివాహం చేశాడు. కట్నాలు - కానుకలు పెరుగుతున్న ఈవ్యవస్థలో-అక్కర్లేదన్న నినాదాల విధాదాలు ఎక్కడ పరచినగొంగలి అక్కడే ఉన్నట్లుగా ఉన్న ఈ సంఘంలో-గాయత్రికి కట్నంయిచ్చి పెళ్ళిచేయక తప్పలేదు పరంధామయ్యకు.

పరంధామయ్య స్నేహితుని సిఫార్సుతో తనఊరికి 50 మైళ్ళ దూరంలోఉన్న యలమంచిలిలో ఓ ప్రైవేటు కంపెనీలో పనిచేస్తున్న రఘుకి గాయత్రిని యిచ్చి వివాహం జరిపించాడు. యింటిమీద ఋణం-పాతికవేలు దాచిన డబ్బు అంతాకలిసి 50 వేలు కట్నం యిచ్చుకో తప్పలేదు పరంధామయ్యకి.

రఘు అందగాడు, మంచివాడు. రఘుకి ఓ చెల్లెలుంది. వితంతువు. తల్లి ఉంది. తండ్రి లేడు. యిదీ రఘుయింటి పరిస్థితి. తను చేస్తున్నఉద్యోగంతో కుటుంబాన్ని పోషిస్తున్నాడు. వెనక-ముందు ఆస్తిపాస్తులు లేకపోయిన రఘులో మంచితనం విని, గాయత్రిని అడిగి మరీ వివాహం జరిపించాడు పరంధామయ్య.

* * *

కాలగర్భంలో మూడుసంవత్సరాలు దొర్లిపోయాయి. పరంధామయ్యలో జీవకళ నశించి, ఓపిక తగ్గిపోయింది. పెళ్ళికని చేసిన అప్పు వడ్డీలతో పెరిగి ఆ ఉన్న యింటిని అమ్మి అప్పుతీర్చి, ఊరిసహాయంతో ఊరికిదూరంగా ఓ పాక నిర్మించుకొని, అందులో బ్రతకలేక బ్రతుకుతూ చివర శ్వాసకోసం ఎదురుచూస్తున్నాడు. తనకూతుర్ని చూడ్డానికి తను వెళ్ళడమేతప్ప, యింతవరకు అల్లుడుగాని, కూతురుగాని తనింటికి రాలేదు. అయిన పరంధామయ్య బాధ పడలేదు. తనకున్నబాధ ఒక్కటే తన చివరిశ్వాస గాయత్రి చేతిమీదుగా పోవాలని.

* * *

గాయత్రిముఖంలో ఏదో వెలితి కన్పడుతుంది. తండ్రి దగ్గరఉన్న ఆనందం, కన్నవారింట్లో కలిగినసౌకర్యం, తరువాత భర్త అనురాగంలో ఉంటుందంటారు. కానీ, గాయత్రి అత్తవారింట్లో అవేమీ కన్పడలేదనే గాయత్రిని చూస్తే తెలుస్తుంది. అందంగా ఆనందంగాఉన్న గాయత్రేనా అన్పిస్తుంది. ముఖమంతా జిడ్డుగా ఉంది. జుత్తు జారుముడి వేసిఉంది. ఖరీదైన చీరకాదు, బాగా మాసి ఉంది. జాకెట్టు చిరిగి అక్కడక్కడ అతికినకుట్లు కన్పిస్తున్నాయ్. నొసట కుంకుమతిలకం చెమటకు తడిసి ముక్కుపుటాలపై జారుతుంది. బుగ్గలకు, నొసటకు, మసి బొట్లు కన్పిస్తున్నాయి.

'ఏంతల్లీ! నంగనాచీ! యింకా వంటవ్వలే. పెద్దకలెక్టరు పెళ్ళాంలా హుందాగా ఉందామనుకున్నావా? నీకింద మరో నౌకర్ని పెట్టమంటావా? దుష్టముఖమా;' అంటూ బుగ్గమీద పోట్లు పొడిచింది, రఘు తల్లి ఆండాలమ్మ.

అ-త్త-య్యా, గాద్గధికంగా ఏడుస్తూ అంది గాయిత్రి.

'అదెలా చేస్తుందే, ముష్టి ఏభై వేలతో అడుగుపెట్టి, అందల మెక్కుదామనుకుంది. ఆ ముసలాడేమో డబ్బు యిచ్చాడు. పిల్లకు పెట్టవలసిన నగ-నట్రా! నా అన్నకు పెట్టవలసిన, స్కూటర్-యింకా యివ్వందే అడుక్కుతిన్నాడు' అంటూ సూటిగా దెప్పిపొడిచింది గాయత్రిని; రఘు చెల్లెలు చిత్ర.

'ఏం, అలా గుడ్లు మిటకరించిచూస్తావేం. మీనాన్నకి ఉత్తరం వ్రాయమన్నానా! రాసావా! ఆ నగలు, ఆ స్కూటర్ యివ్వకపోతే మంచిదికాదని వ్రాశావా లేదా?' హుంకరింపు;

అదెందుకు వ్రాస్తుందే? చిత్ర సాధింపు.


వ్రాశానత్తయ్యగారూ! భయంతో వణికిపోతుంది గాయిత్రి.

'వెళ్లు. వెళ్లి గబగబ వంటకానీ. గంటలో వంట చేయక పోయావో పొకలతీసి పాతేస్తాను వెళ్ళు' అంటూ అక్కడ్నుంచి తాటకిలా కదిలింది ఆండాలమ్మ.

ప్రతిరోజు-చిత్రహింస అనుభవిస్తూనే ఉంది గాయిత్రి. తను చేసినపాపమేమిటి? ఆడదానిగా పుట్టడమా? పుట్టి పెళ్ళి చేసుకోడం పాపమా? లేక యిది నాజీవితానికే శాపమా? తనుతోటివారు ఎంతమంది భర్తతో-ఆనందంగా అందంగా ఉండడంలేదు? అందరి నాన్నలలాగే తననాన్న కట్నం యిచ్చారే! బంగారుకోసం, నాన్నని బాధించి, సాధించిన ప్రయోజనంలేదే? నాకన్న-నా బ్రతుకుకన్న- భార్యఅన్న పదంకన్న బంగారమే ఎక్కువనే నమ్మే యిలాంటి మనుషుల్ని దేవుడెందుకు సృష్టిస్తున్నాడు? నాన్నా-నాన్నా. కుమిలి కుమిలి ఏడుస్తుంది గాయిత్రి ఆరాత్రి తన వంటింట్లో.

* * *

చెప్పుడుమాటలవలన కైకేయి దశరథునికి శాంతి లేకుండా చేసింది ఆనాడు. దానివలన రామాయణంగాథ

ఎల్. పి. సి. మోనోబ్లాకు రెండు స్టేజీ డీప్ వెల్

- జెట్ పంపులు -

రెండుస్టేజి పంపులు ఎక్కువగా అతిప్రెశర్‌లో సాధారణ జెట్ పంపుకన్నా నీళ్ళ నందించును.

ఎంత లోతైన బావినుండి అయినా సరే మా మోనోబ్లాకు జెట్ పంపు సెట్టులు అతిసులువుగా మీకు నీళ్ళు అందించును.

¾ H.P. నుంచి 5 H.P. వరకు దొరకును.

——— వివరములకు ———

Grams : "NAIDUBROS" Phone Office : 24997 Works : 22757

THE EL-P-EM INDUSTRIALS

393, Mettupalaym Road, (P.B. No. 1053) COIMBATORE-641 002.

SALES BRANCHES :-

112, Zeera, Secunderabad - 3.

13/85, Jayachamarajendra Road, Bangalore - 2.

10, Municipal Market Building, Kokkalai, Trichur - 1.

మరో మలుపు తిరిగింది. అలాగే రఘులో వింత పరివర్తన కన్పించింది.

రఘు సాధారణంగా ఉన్నతభావాలు కలవాడు. మంచివాడని అందరివద్ద మన్ననలు పొందాడు.

కానీ-

అతని భవిష్యత్‌లో బంగారు బాటకోసం, అంతస్తు పరుడవడంకోసం, ఎన్నో ఎన్నెన్నోరకాలుగా తల్లి-చెల్లి నూరిపోశారు. ఆ విషబీజాలు రఘు హృదయంలో బాగా పనిచేశాయ్. అతనిలో మానవత్వం రాక్షసత్వంగా, కరుణ-కసాయితనంగా మారింది.

ఒకనాడు—

'జాగ్రా బాబూ! ఎంతయిన నీతల్లిని. నవమాసాలు మోసినదాన్ని. నీ బాగుకన్న నా కింకేం కావాల్రా. నువ్వా! ఆ ప్రవేటుకంపెనిలో పనిచేస్తూ మాయిద్దర్నే యీద్చలేక, మూడోదాన్ని యింటికి తీసుకొచ్చావ్. తప్పు కాదులే. లోకంలో జరగందికాదు పెళ్ళిచెసుకొని నువ్వుమాత్రం ఏం సుఖపడ్డావ్ కనుకా! నాబాబుకి పెద్ద ఉద్యోగం వస్తుందని, ఐశ్వర్యవంతులయిన అత్తవారు దొరుకుతారని, ఏలోటులేకుండా హాయిగా బంగారుబొమ్మలా బ్రతుకుతాడని కలలు కన్నాను. కాటికివెళ్ళే ఈరోజులకి, ఆఖరికి కన్నీరే మిగిలింది' అంటూ మొసలికన్నీరు కార్చింది రఘుదగ్గర ఆండాలమ్మ.

'యింతకీ నన్నేం చేయమంటావ్? జరిగినదానికి విచారమెందుకు. తలమునక అప్పులతో చస్తున్నాను. యింట్లో యిదోపోరు' విసుక్కున్నాడు రఘు.

'నీమంచికే చెపుతుండే అమ్మని అలా కసరుకోక అన్నయ్యా! నీ జీవితంకి మరోమార్గం అమ్మ చూసిందిలే' అర్థోక్తిగా అంది చిత్ర.

ఏమిటది? సందేహంగా అన్నాడు రఘు.

'నువ్వు నామాట కాదనవని తెలుసు. అందుకే నీకో సంబంధం చూశాను.'

అమ్మా! అరిచాడు రఘు.

'అవున్రా! కోటీశ్వర్రావుకూతురు కోమల. ఒక్కత్తే కూతురు. కొబ్బరితోట, భూమి-పుట్రా, పట్నంలో లక్షలు విలువచేసే యిల్లు. ఐదారులక్షల క్యాషు. కోటీశ్వర్రావు గుటుక్కుమంటే, ఆ రాజ్యానికి నువ్వే రాజువి, పైగా కోమల నువ్వు చిన్నప్పట్నించి చదువుతున్నారు. కోమలకి నువ్వంటే వల్లమానిన అభిమానం. కోటీశ్వర్రావు కూతురి మాట జవదాటడు.'

'అమ్మా! నీకేమైన మతిపోయిందా! భార్య ఉంటుండగా మళ్ళీ పెళ్లా! పాపిష్టి డబ్బుకోసం గాయిత్రికి అన్యాయం చేయమంటావా? భార్య బ్రతికుండగా మళ్ళీ పెళ్ళి చేసుకొంటే చట్టం అంగీకరించదు.'

'ఓరి చవటా! చవటా. ఎందుకు చదివావ్. చదువు. తెలివుండాల్రా తెలివి. విడాకులచట్టం లేదట్రా! నీపెళ్లాంచే సంతకం పెట్టించి పుట్టింటికి తరిమేయ్. అదెలా సంతకం చేయదో నేనూ చూస్తాను.'

ఇది అన్యాయమమ్మా! గాయిత్రి ఒట్టిమనిషి కాదు.

అనాటిరాముడే, విందుచూలాల్ని అడివిలో ఒదిలేశాడ్రా, మంచి-చెడ్డ ఆలోచించాడా ఆ రాముడు.

లోకోపవాదుగురించమ్మా!

ఇది నీ ఆపదలు గట్టెక్కించడంకోసం నాన్నా! నామాట విను.

అవునన్నయ్యా! వంత పలికింది చిత్ర.

యాంత్రికంగా లేచాడు రఘు.

* * *

పరంధామయ్య పరిస్థితి బాగా హీనంగా తయారైంది. అతనిలో జీవుడు అటు ఇటు ఊగిసలాడుతూ, ఎప్పుడు బయటకు పోదామా అని ఊగిసలాడుతున్నాడు. ఆ దేవుని పిలుపుకోసం ఎదురుచూస్తున్నాడు పరంధామయ్య.

'పోస్ట్.'

పరంధ్యామయ్య లెటర్ అందుకున్నాడు. తన కన్న కూతురు, తన ఆశాజ్యోతి గాయిత్రి వ్రాసిన ఉత్తరమది -

నాన్నా—

నీవు క్షేమమని తలుస్తాను. నీవు ఆరోగ్యంగా ఉండాలని, భగవంతుని కోరుతున్నాను.

పెళ్ళయిన ఇన్నేళ్ళకుకూడా నీదగ్గరకు రాలేదని నీవు బాధపడతావని తెలుసు.

కానీ నువ్వొక పొరపాటుచేశావు నాన్నా! ఈలోకంలో చాలీచాలని బ్రతుకులలో, మధ్యతరగతికుటుంబంలో పుట్టిన ఆడపిల్లను పుట్టకనే చంపేస్తే కన్నవారికి బరువు, పుట్టిన

ఆడదానికి విముక్తి కలుగుతుంది. యిలా వ్రాశానని, ఎందుకు వ్రాశానని ఆలోచించు నాన్నా!

కష్టసుఖాలలో భార్యను అన్నివేళలా ఆదుకుంటానని, అర్ధాంగి అన్నపదానికి విలువనిస్తానని అగ్నిసాక్షిగా ప్రమాణంచేసే భర్తలు, ఆ వాగ్దానాన్నిమరచి, కట్నం కోసం, కానుకలకోసం, ఆడపిల్ల కన్నవారుచేసే వాగ్దానాలకే విలువనిస్తూ, ఆడదాని జీవితాన్ని అడివిపాల్జేస్తున్నారు. నువ్వానాడు మా ఆయనకు స్కూటర్, నాకు నెక్లెస్ యిస్తానన్నావు. ఆరెండు తెచ్చి యిచ్చిననాడే నాసంసారం బాగుపడుతుంది. లేనినాడు, నన్ను నీతో తీసుకువెళ్ళు. యిద్దరం ఒకేసారి ఈలోకానికి దూరంగా పోదాం. ఒకరిగురించి ఒకరు బాధలేకుండా ఉందాం.

కుమార్తె,
"గాయిత్రి."

వరంధామయ్య కళ్ళు చెమర్చాయి. దగ్గు తెరతెరలుగా వచ్చింది. అమ్మ అంటు చిన్నగా మూలిగాడు. ట్రంకు పెట్టెలో ముడులువేసుకొని దాచుకున్న 50 రూపాయలు పట్టుకొని బయలుదేరాడు.

* * *

'నీ నెక్లెస్ వద్దు, స్కూటరు వద్దు, నీ సీడావద్దు, నీ పీడావద్దు, గాని తల్లి నిక్షేపం మా దగ్గరకొస్తుంది. నువ్వు యిక్కడ్నుంచి కదులు. ఊః దీనిమీద సంతకం చేయ్, మా రఘుతో కాపురం చేయనని, యిష్టంలేదని, ఈ విడాకుల సంతకం చేస్తావా, చేయవా? గద్దించి అడుగుతుంది అండాలు.

చెయ్యవే సుప్పనాతి. విరుచుకుపడింది చిత్ర.

'నేను చేయలేనత్తయ్యా! చెయ్యలేను. ఆపాపం చెయ్యలేను. మీయింట్లో దాసిగా పడుంటాను. మీ అబ్బాయిగార్ని ఏదీ అడగలేదు. ఈ ఒక్కవరం ప్రసాదించండి' భోరున ఏడ్చింది గాయిత్రి.

నువ్వెంత ఏడ్చి మొత్తుకున్న లాభంలేదే! మొదట ఈ కాగితంమీద సంతకం చెయ్!

చెయ్యను, చెయ్యలేను.

ఇంతలో ఎర్రగా కాల్చిన గరిటె తీసుకొచ్చింది చిత్ర.

ఆలా చూస్తావేమే పీపుమీదొకటి, నడుంమీదొకటి వెయ్యవే.

తల్లి ఆజ్ఞను జవదాటకుండా చిత్ర అలాగే వేసింది.




అమ్మ....అ....మ్మా....అంటూ అరచింది గాయిత్రి, తనెదురుగా ఆ మనుషులు-ఆ వాతావరణం తలక్రిందుగా కన్పడింది. క్రింద పడబోతున్న గాయిత్రి జుట్టు పట్టుకుని చెయ్ సంతకంచెయ్. నువ్వెవ త్తివే యీయింట్లో కులక డానికి అంటూ చిత్ర ఆచెంప ఈచెంప కొట్టింది.

అంతలో రఘు రానే వచ్చాడు.

'ఏవండి! ఏవండి! నాకింత విషమిచ్చి చంపండి. ఈ బాధ భరించలేను.' భోరునఏడ్చి భర్త పాదాలపై పడబో తున్న గాయిత్రిని నడుంపై దుడ్డుకర్రతో కొట్టింది. ఆండాలు.

నా-న్నా....నా-న్న...అంటూ తండ్రిని తలుచుకుంది గాయిత్రి.

'వాళ్లు చెప్పినట్లు చేయకూడదా! ఈబాధలు భరించే కన్నా నీదార్ని నువ్వుపో! నాదార్ని నన్ను బ్రతకనీ. ఏదో ఒకటి నిర్ణయించుకో,' కఠోరంగా పలికి, ఏవగింపుగా కదిలాడు రఘు.

మూడు క్రూరమృగాలమధ్య లేడిపిల్లలా అయింది గాయిత్రి.

చిత్రా! ఆ కిరోసిన్‌డబ్బా యిలా తీసుకురా. వంతపలికిన క్షణంలో తెచ్చింది కిరోసిన్‌డబ్బా.

వోయ్! ఆర్డరు జారీచేసింది ఆండాలు. గాయిత్రి ఒంటి పై కిరోసిన్ స్నానం చేసింది.

రఘు అగ్గిపెట్టె అందించాడు.

ఆండాలు నిప్పంటించింది.

పెనుగులాడింది గాయిత్రి.

క్షణంలో గాయిత్రిచుట్టు మంట అల్లుకొన్నాయి. గాయిత్రి పరుగెడుతుంది. కానీ కర్క-శకఠోర గుండెలు కరగలేదు.

అవతల దబదబమని తలుపులు చప్పుడు. ఇవతల పరు గెట్టి అలసిపోయి, తూలిపోయి, మాడిపోయి మసిబొగ్గులా తయారయ్యింది గాయిత్రి దేహం.

'ఒసే! చిత్ర దీన్ని యీడ్చుకెళ్లి ఆ వంటింట్లో దాచేయ్. మిదను మాసినబట్టలు కప్పేయ్. ఈలోగా తలుపు తీస్తాను. ఎవరూ గాభరా పడొద్దు' ధైర్యంచెప్పి ఆండాలు తలుపు తీసింది.

ఎదురుగా పరంధామయ్య.

పచ్చివెలక్కా-య గొంతులో పడినట్లయింది ఆండా లమ్మకు, తమాయించుకొని, వచ్చావా అన్నయ్యా! నీ కోసమే యిప్పుడే గాయిత్రి బయలుదేరి వచ్చింది. ఉత్తరం ముందుగానే వ్రాసేమే, అంది.

'గాయిత్రి నాకోసం వచ్చిందా! ఉత్తరంలో వ్రాయ లేదే' దానికోసం పెడతానన్న లాంఛనాలు తెచ్చి యివ్వ మంది. లేదా నన్నువచ్చి తీసుకువెళ్ళమంది. అంతేగాని, గాయత్రిమాత్రం నాకేవిషయం తెలపలేదు. పరంధామయ్య గాభరాగా పలికాడు.

అరె! ఇదేమిటి, ఈగుడ్డలిలా తగలబడిపోయా ఏమిటి. చమురువాసన, ఏమిటిలా ఉంది. యిట్లు అనుమానం పరం ధామయ్యలో చోటుచేసుకుంది.

ఏదయితే నీకేం? మాయిల్లు ఏలాగుంటే నీకేం? బింకంగా పలికింది చిత్ర.

'లేదు, మీరేదో అబద్ధమాడుతున్నారు. నాకూతుర్ని నా కూతుర్ని ఏదో చేశారు, ఏదో చేశారు.' వస్తున్నదుఃఖాన్ని దిగమ్రింగుతూ రుద్ధకంఠంతో అన్నాడు.

ఏమయ్యా! నీకూతుర్ని మేమేం చేశాం. నీయింటికి పంపించాం. ఏదో ఘోరంచేసినట్లు మాట్లాడతావేం. వెళ్ళు నీయింటికి వెళ్ళు చూసుకో, వెళ్ళు. అవతలకు నెట్టారు ఆ తల్లి కూతుళ్ళు.

ఆ తిరుగుబాటును ఆణచుకోలేక క్రిందపడ్డారు పరంధా మయ్య. ఆయినా లేనిశక్తిని కూడగట్టుకొని, అమ్మా, గాయిత్రి! గాయిత్రి అంటూ యిల్లంతా వెదకి అరుస్తు న్నాడు. గుండెలు పేలేలా పిలుస్తున్నాడు. ఠక్కు-న వంటిం ట్లో అతనిదృష్టి పడింది. శవమైనపోయిన గాయిత్రి కాళ్ళు కన్పడ్డాయి. గాయిత్రీ అని అరిచాడు. అమ్మా, అమ్మా అని కన్నీళ్ళు పెట్టుకుంటూ పైన కప్పిన గుడ్డలు తీసివేశాడు. కమిలిపోయిన గాయిత్రి మృతదేహం కన్పబడింది. ఆతనిలో మానవత్వం నశించిపోయి, రాక్షసత్వం చోటు చేసుకుంది.

ఒరేయ్ అని అరిచాడు. మీదమీదకు వస్తున్నాడు. భయ భయంగా యిద్దరూ వెనకడుగువేస్తున్నారు. వెనుకమాటుగా రఘు వచ్చాడు. కత్తిపీటతో పీకపై ఒకటి వేశాడు పరం ధామయ్యని. వాళ్ళపట్టు విడిపించుకొని వీధిలోనికి పరు గెత్తాడు కొనఊపిరితో పరంధామయ్య.

హత్య, చంపేశారు. నాకూతుర్ని కాల్చి చంపేరు. నన్ను కత్తి....క ... అని కనుమూశాడు.

వీధిజనం గుమికూడారు. నడివీధినపడిన పరంధామ య్య మృతదేహాన్నిచూచి, వెంటనే జనం పరుగెత్తారు రఘు యింట్లోకి.

TRADE MARK
MEXICO
KNITTING MILLS

ఎల్లప్పుడూ - మాచే తయారుచేయబడిన

♦ పావ్ లిన్ ♦ విజయ్ ♦ సిల్వర్
♦ అనిన్ ♦ బాబి ♦ రోలెక్స్

బనియన్లనే వాడండి. అవి బనియన్లకెల్లా అత్యుత్తమమైనది.

**MEXICO KNITTING MILLS**
**43-A, Cauvery St—TIRUPUR - 638602**

పోలీసు బలగంతోసహా కోటీశ్వర్రావు కోమలకూడా వచ్చింది.

వారువేసే యక్షప్రశ్నలతో రఘు - అండాలు - చిత్ర జరిగిన యథార్థం చెప్ప తప్పిందికాదు.

'నీకడుపు చల్లారిందా రఘు? నీమనసు కుదిరిందా అండాలమ్మ! నీవు సుఖంగా నిద్రపోగలవా చిత్రా! చింతనిప్పలా కళ్ళెర్రచేస్తూ అడిగాడు కోటేశ్వర్రావు.

నీభార్యను వదిలించుకొన్నమాత్రాన, నువ్వెందుకు వదిలివేయవల్సివచ్చిందో-నీ చరిత్ర-నీ యింటిపరిస్థితి ఏమిటి తెలీకుండా నాకూతురు కోమలను నీకిచ్చి చేస్తాననుకున్నావా పిచ్చివాడా?

తలిదండ్రులను - అన్న - చెల్లెలను - బంధుకోటిని - రక్తబంధాల్ని వదలుకొని, అన్నీ స్వర్గమనుకొని, భర్త అడుగుజాడలలో నడుద్దామని, ఆతనిజీవితంలో నవవసంతం చూడాలని ముచ్చట పడుతుంది ఆడపిల్ల. అందుకే మరో యింటికి సతి అవుతుంది. నీలాటి తుచ్ఛులు - మీలాంటి ధనదాహపరులచేతుల్లోపడి, వాళ్ళజీవితాలను మధ్యతరంగానే ముగింపు చేసుకుంటున్నారు. నీవు చదివిన చదువు-సంస్కారం ఏమయింది రఘూ? నీభార్యను చంపుకున్నంతమాత్రాన నీ స్కూటర్, నీనెక్లెస్ తిరిగి వచ్చిందా? ఆమెను చంపినంతమాత్రాన, బ్రతికినంతకాలం చిత్రవధ చేసినంత మాత్రాన, నీవేం సాధించినావో తెలుసుకోగలిగావా రఘూ? నీకు చెల్లెలుంది. నీచెల్లెల్ని ఆనాడు ఆమెభర్త అలాచేస్తే నువ్వేం చేసేవాడివి?

'అండాలమ్మ! నీకూ కూతురుంది. నువ్వూ ఆడపుట్టకే పుట్టావ్, నీకూ ఆనాడు, గాయిత్రిలా జరుగుతే, నీకు రఘు పుట్టేవాడా? చెప్పు. నీలాంటితల్లులు చేయవల్సిన రాక్షసత్వమేనా యిది. డబ్బుకాదమ్మా శాశ్వతం. కానుకలుకాదమ్మా నిలిచేవి. మనిషిలో మానవత్వం కావాలి. ఆమెను చంపారు. అందుకు అడ్డుపడి జీవించిన ఆ ముసలాడిప్రాణాలు తీశారు. ఎక్కడ నిజం బయటపడుతుందోనని? కానీ నిజం నిద్రపోదు. ఈసంఘంలో నీ స్థానం ఎంత నీచాతినీచంగా చిత్రించబడిందో ఆలోచించుకోండి. మీకు గౌరవముండదు. మీకు నిలువ నీడ ఉండదు. మీపేరువిన్న, మీనీడ సోకిన ఆమడదూర మెల్లిపోతారు. కారణం మీది హంతక కుటుంబం' గంభీరంగా అన్నాడు కోటేశ్వర్రావు.

రఘు బోరున ఏడ్చాడు. గాయిత్రి-గాయిత్రి అని గొణిగాడు. పశ్చాత్తాపం కన్నీటిరూపం దాల్చింది.

ఏడ్చి ప్రయోజనం ఏముంది. ఆస్తి, అంతస్తులకోసం, బంగారునగలు తేలేదని, సారె బాగా జరిపించలేదని, ఆడపిల్లలను వేధించుతున్న వేలాదికుటుంబాలలో ప్రతిరోజూ ఎక్కడో అక్కడ తమతమ స్వార్థాలకోసం, అన్నెం పున్నెం ఎరుగని ఆడపిల్లల్ని భర్తనుండి, పిల్లల్నుండి దూరంచేసి, ఆ ఆడవాళ్ళను కాటికి పంపుతునేఉన్నారు.

దీనివలన మీలాంటి తుచ్ఛులకు వచ్చేది, మిగిలేది కటకటాలే. జీవించినంతకాలం నికృష్టపు బ్రతుకే. సాటిమనిషిగా సానుభూతి చూపిననాడు, సాటిమనిషిగా అనురాగం కురిపించిననాడు వరకట్నదురంతాల కోరల్లో నలిగిపోతున్న అభాగినుల కథకు ముక్తి కలుగుతుంది.

ఆనాడే భర్తల కథకు అంతం కన్పిస్తుంది. తన భార్య ఒక ఆడదే. తన చెల్లి ఆడదే. తన అమ్మ ఆడదే. వాళ్ళ సంసారాలలాటివే; తనభార్య బ్రతుకులో ఆశలుకూడా అవి ఆలోచించిననాడు యిలాంటి ఘోరాలు జరుగవు.

ఇన్స్పెక్టర్ మీడ్యూటి కానివ్వండి. యిలాంటి పాపాత్ములకు ఎలాంటిశిక్ష విధించిన పాపంలేదు.

రఘునిచూచి కోమల ఛీ అంటూ ఛీత్కరించుకొని వెళ్ళిపోయింది.

ఊరిజనం దుమ్మెత్తిపోశారు.

పోలీసువేనులో అండాలు-చిత్ర రఘు ఎక్కారు. జీపు కదిలింది.